క్లుప్తంగా

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించండి


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చాపాడు : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాపాడులో ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అందరూ ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని వైద్యాధికారి సూచించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీవాణి, ఓబులేసు, కావ్య, సీహెచ్‌ఓ రాముడు, హెల్త్ సూపర్‌వైజర్ సరస్వతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి


గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో చిన్నారులు

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక గోల్డెన్ పార్కులో శుక్రవారం పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లో నిలిచి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ప్రధానోపాధ్యాయురాల సూర్యకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు అయ్యవారిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30 గంటలకు సాయంత్రం 4 గంటలకు నిర్వహించే వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామని, ఇదే క్రమంలో ఇళ్లలో ఉండే దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వైద్యాధికారి తెలిపారు.

కొవ్వొత్తుల ర్యాలీ

బద్వేలు అర్బన్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుండి నెల్లూరురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మీనాక్షిరెడ్డి, సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షుడు గంజికుంట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు గొడుగులు పంపిణీ


రక్షణ పరికరాలను అందజేస్తున్న సీఐ, దాతలు డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్

ప్రొద్దుటూరు క్రైం : తీవ్ర ఎండ నుంచి రక్షణ పొందేందుకు ట్రాఫిక్ పోలీసులకు తెల్ల టోపీలు, గొడుగు, కళ్ల అద్దాలు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ట్రాఫిక్ సీఐ యుగంధర్ దాతల సహకారంతో వీటిని సమకూర్చారు. ఇందుకు సహకరించిన దాతలు డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, చంద్రకాఫీ ఏజేన్సీ యజమాని జొన్నలగడ్డ పవన్‌కుమార్, స్టార్‌గోల్డ్ కవరింగ్ షాపు యజమాని సయ్యద్ సీఐ యుగంధర్, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

అట్లూరు : యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ హమీదాబేగం అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ మురళీకృష్ణ, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవన ఎరువులు, కషాయాల తయారీపై శిక్షణ

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు గ్రామంలోని జీవన ఎరువుల తయారీ కేంద్రం వద్ద శుక్రవారం కల్లూరు సుస్థిర వ్యవసాయ కేంద్రం, ప్రొద్దుటూరు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సంయుక్తగా జీవన ఎరువులు, కషాయాల తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. సుస్థిర వ్యవసాయ కేంద్ర రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదినారాయణ, అగ్రికల్చర్ ప్రోగ్రాం ఆఫీసర్లు భైరవకుమార్, రవితేజ, అభిషేకం రైతులకు జీవన ఎరువులు, కషాయాలు ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. రాయలసీమ ఎఫ్‌పీఓ హబ్ కడప, అనంతపురం , కర్నూలు జిల్లాలోని రైతులు పాల్గొన్నారు.

మహోన్నత శిఖరం అంబేడ్కర్

ప్రొద్దుటూరు : స్థానిక పాతబస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విగ్రహం వద్ద తాపలను, గ్రానైట్‌తో తయారు చేసిన శిలాఫలకాలను మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు నాగులారపు విజయసారథి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం మండల ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి, సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి కాకర్ల నాగేశారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు రామాజి ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సోమన్న, న్యాయవాది సుమన్, పల్లపోలు రత్నరాజు, కుమార్ రాజా, గౌస్, పగిడాల దస్తగిరి, డీఈ రాజేష్, రమేష్, యేసోబ్, పందిటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

- కల్లూరు గ్రామంలోని సచివాలయం వద్ద సర్పంచ్ వల్లూరు శివలక్ష్మి నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.
- రాష్ట్ర మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్నం అన్నదానం చేశారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
- మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.
- విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో ఈఈ శ్రీనివాసులరెడ్డి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.
- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జునరావు తదితరులు పాల్గొన్నారు.
- ఎమ్మార్పీఎస్, పీడీఎస్‌ఓ ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ హైస్కూల్లో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ శివశంకర్ మాదిగ, నాయకులు గడ్డం నరసింహులు, ఓబులేసు పాల్గొన్నారు.
- జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.నాయకులు పాల్గొన్నారు.


ప్రొద్దుటూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తదితరులు


గోపవరం : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ప్రొద్దుటూరు క్రైం : భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రజాస్వామ్యం స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత శిఖరం బీఆర్ అంబేడ్కర్ అని ఎన్జీఓ అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు ఎన్జీఓహోంలో శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతిని నిర్వహించారు. అసోయేషన్ సెక్రటరి రామసుబ్బయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ సదాశివయ్య, వైస్ ప్రెసిడెంట్ శివరామానుజ, జయంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రాజుపాళెం మండల కాంప్లెక్స్‌కు వెళ్లే దారిలో ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మాలమహానాడు రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, అంకాల్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రూపకర్తకు నివాళి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మైదుకూరు రోడ్డులోని, పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక ఉపాధ్యాయ సేవాకేంద్రంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాలసుల రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో, వేంకటేశ్వర డిగ్రీకళాశాలలో , ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వై.చంద్రబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. నాయకులు ఓబులేసు, శేఖర్, సురేష్, శ్రీనివాసులు, యెహోషువ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్ : ప్రతిఒక్కరూ అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పిలుపునిచ్చారు. స్థానిక నెల్లూరురోడ్డులో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ సి.నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు బిజ్జంరమణ, సత్యం, రమేష్‌బాబు, అనిల్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆర్టీఓ ఆకుల వెంకటరమణ, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మడకలవారిపల్లె నుంచి పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోరుమామిళ్లరోడ్డులోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలసపాడు : స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సగిలి సుదర్శన్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నాగమురళి, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైవీయూ పాలక మండలి మాజీ సభ్యురాలు ఎస్.డి.వి జయజ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు సూదా రామకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, పులివీరారెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : ఆకులనారాయణపల్లె, మిద్దెల ఎస్సీకాలనీల్లో బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే అన్ని గ్రామ సచివాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కోడూరు : స్థానిక ఎమ్మార్పీఎస్ భవనంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిరెడ్డి, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, ఓబులేసు, జయరాజు, జయరాం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిన్నయ్య, ఓబయ్య, నరసింహులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : పట్టణంలో అంబేడ్కర్ జయంతిని శుక్రవారం అన్ని వర్గాలవారు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థిసంఘాలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్టీయూ, ఏపీటీఎఫ్(257) ఉపాధ్యాయ సంఘాల మండల, జిల్లా నాయకులు పట్టణంలోని తమ తమ ప్రాంతీయ కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవి యూనియన్ నాయకులతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. వెంగమాంబ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ పుల్లపనాయుడు ఉపాధ్యాయులతో కలసి నివాళి అర్పించారు.

గోపవరం : బద్వేలు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పి.పి.కుంట ఎస్సీకాలనీలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ సుధ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజు, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మేధావులలో అత్యున్నత వ్యక్తి అంబేడ్కర్

చాపాడు : మేధావులలో అత్యున్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దారు సుభానీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, దళిత సంఘాల నాయకులు బీఎస్ కర్ణ మాదిగ, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని శుక్రవారం మైదుకూరులో పలు చోట్ల జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాల్లో వక్తలు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పిల్లి నాగయ్య పాల్గొన్నారు. మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, నివాళి అర్పించారు. తీట్ల చిట్టిబాబు, చిన్న మధావయ్య, సుధాకర్, ఐతాబాబు, పసల సుధాకర్, చిన్నయ్య, శీనయ్య, కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మానికింది వెంకటేష్, జయచంద్ర మాదిగ, ఓబన్న, కైపు భాస్కర్, విజయరాణి, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.నారాయణరెడ్డి, అధ్యాపకులు రాధారామ్, వెంకట రామిరెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. మైదుకూరు ఉర్దూ హైస్కూల్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కవి, ఉర్దూ పండిట్ సత్తార్ ఫైజీ, ఉపాధ్యాయులు మునీర్ అహ్మద్, పీడీ మహబూబ్ పాల్గొన్నారు.

దువ్వూరులో..

దువ్వూరు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దువ్వూరులోని కేసీ కెనాల్ బంగ్లా ఆవరణంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరికృష్ణ, మండల అధ్యక్షుడు అమ్మిడిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. చల్లబసాయపల్లెలో ఉపాధి హామీ పథకం కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ వేమయ్య అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

బ్రహ్మంగారిమఠంలో..

బ్రహ్మంగారిమఠం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధన సమితి సభ్యుడు రవిబాబు మాట్లాడుతూ పాఠ్యాంశాలల్లో అంబేడ్కర్ చరిత్రను చేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ ఎం.రామయ్య, ఏఎస్ఐ మూర్తి, అంబేడ్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు హృదయనాథ్, జ్ఞానేశ్వర్, సోమిరెడ్డిపల్లె నారాయణ, సునీల్ కుమార్, చంద్రశేఖర్, పీటర్, జగజ్జీవన్ రావు, జోగయ్య, పుల్లయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.


దువ్వూరు: చల్లబసాయపల్లెలో..


మైదుకూరు: ఉర్దూ హైస్కూల్‌లో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు


చాపాడు : నివాళులర్పిస్తున్న ఎంపీపీ, అధికారులు, దళిత సంఘ నాయకులు


బ్రహ్మంగారిమఠం : కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ వీర నారాయణరెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి


ప్రొద్దుటూరు : ఉపాధ్యాయ సేవా కేంద్రంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

ఆరోగ్యానికి శారీరక శ్రమ ముఖ్యం

ప్రొద్దుటూరు క్రైం : శారీరక శ్రమ లేకుంటే వ్యాధులు వస్తాయని డాక్టర్ హనీఫ్‌బాబా తెలిపారు. ఆయుస్మాన్ భారత్ ఆరోగ్య మేళా కార్యక్రమంలో భాగంగా కామనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కొర్రపాడు రోడ్డులోని ఎస్‌కేవీసీ డిగ్రీ కాలేజీలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆయన పలు ఆరోగ్య సలహాలు చేశారు. డాక్టర్ శ్రీనివాస్, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, హెచ్ఈ శోభారాణి, సూపర్ వైజర్లు బీపీ వరప్రసాద్ పాల్గొన్నారు.

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మేళాను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జమ్మలమడుగు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శాంతికళ హాజరయ్యారు. వైద్యులు శివప్రసాద్‌రెడ్డి, మహాలక్ష్మి, ఎంపీహెచ్‌ఓలు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, పీహెచ్ఎన్ అరుణ, సూపర్‌వైజర్ అంజలీదేవి, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే టీబీరోడ్డు అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్‌కుమార్ , హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సీఓ ఎంవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


ఆసనాలు వేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

అందరికీ ఆరోగ్యం అందించడమే లక్ష్యం


తొట్టిగారిపల్లె పీహెచ్‌సీలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బద్వేలు అర్బన్ : ప్రతిఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై.చంద్రహాసరెడ్డి తెలిపారు. ఆయుష్మాన్‌భారత్ పక్షోత్సవాలలో భాగంగా స్థానిక గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయుష్మాన్‌భారత్ కార్యక్రమంలో ప్రతి ఆరోగ్య కేంద్రంలో 105 రకాల మందులు, 14 రకాల రక్తపరీక్షలు, ఈ-సంజీవని, టెలీమెడిసిన్ ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. అలాగే తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ ఆవరణలో నిర్వహించిన ఆయుష్మాన్‌భారత్ పక్షోత్సవాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జోత్స్నస్వర్ణలత మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి జియావుల్లా, జిల్లా ఫిజియోథెరపిస్టు విక్టర్‌మనోహర్, హెల్త్‌ఎడ్యుకేటర్ వెంటయ్య, సూపర్‌వైజర్ శివరామిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలి

కమలాపురం : చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కమలాపురం సబ్ జైలు సూపరింటెండెంట్ గంగాధర్ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు కాల్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకుని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారిస్తారని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఓ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబయిలోని విక్టోరియా నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 200 మంది అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఫైటింగ్ చేస్తూ సజీవదహనం అయ్యారన్నారు. ఈ సంఘటనను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అనంతరం అగ్ని మాపక పరికరాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.


కమలాపురంలో అగ్ని మాపక పరికరాలను పరిశీలిస్తున్న సబ్‌జైలు సూపరింటెండెంట్ గంగాధర్

12వ పీఆర్‌సీ కమిటీ వేయాలి

కడప ఎడ్యుకేషన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయాల్సిన పన్నెండవ పీఆర్‌సీ గడువు సమీపిస్తున్నందున వెంటనే కమిటీ వేయాలని ఎస్టీయూ జిల్లా శాఖ అధ్యక్షుడు రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కడపలోని ఎస్టీయూభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే జీవభత్యాలపై సమీక్షించి తదనుగుణంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్‌సీ అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు.

మెరుగులు దిద్దుకుంటున్న డివైడర్లు

ప్రొద్దుటూరు : రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రి ఎదురుగా నిర్మించిన డివైడర్లు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. శుక్రవారం ఈ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పరిశీలించారు. గవిని సర్కిల్ నుంచి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని వాసవి సర్కిల్ వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేశారు. ఇందులో భాగంగానే మధ్యలో డివైడర్ నిర్మించి పెయింటింగ్ వేశారు. మధ్యలో పచ్చదనం కోసం మొక్కలు నాటారు. సుమారు రూ.2కోట్లు పైగా వ్యయంతో నిర్మించిన ఈ పనులను త్వరలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మృతుడు విజయనగరం జిల్లా వాసిగా గుర్తింపు

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని ముక్తియార్ ఆయిల్ మిల్లు వెనుక భాగంలో ఉన్న పెన్నానది ఒడ్డు సమీపంలో గురువారం మృతి చెందిన వ్యక్తిని గుర్తించినట్లు రూరల్ ఎస్ఐ చిరంజీవి తెలిపారు. విజయనగరం జిల్లాలోని సాలూరు మండలం మరయపాడుకు చెందిన బద్దన రమేష్ (22)గా గుర్తించామని చెప్పారు. అతను కొన్ని రోజుల క్రితం పెన్నా వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా సెంట్రింగ్ పని చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు బంధువులు తెలిపారు. అతనితోపాటు గ్రామస్తులు కొందరు పని చేసేందుకు వచ్చారని తోటి కార్మికులు చెబుతున్నారు. అయితే రేకుల షెడ్డు వద్దకు రమేష్ ఎందుకు వెళ్లాడనే దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

గంగమ్మ గుడిలో హుండీ చోరీ

అట్లూరు : యర్రబల్లి గ్రామ సమీపంలోని గంగమ్మ గుడిలో గురువారం రాత్రి హుండీ చోరీకి గురైనట్లు గ్రామస్తులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల కథనం మేరకు.. హుండీలో గత ఏడాదిగా భక్తులు వేసే కానుకలు సుమారు రూ.50 వేలు ఉంటుందన్నారు. ఆలయం తాళం పగలగొట్టి హుండీని చోరీ చేశారన్నారు. ఆలయంలో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీని ఇంటికి సాగనంపుదాం

కడప వైఎస్ఆర్ సర్కిల్: వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార భేరీని నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు చంద్ర, చంద్రశేఖర్, నాయకులు వెంకటశివ, కృష్ణమూర్తి, బషీరున్నీషా పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా ‘జగనన్నే మన భవిష్యత్తు’

ప్రొద్దుటూరు : జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమాన్ని సచివాలయాల పరిధిలో క్రమం తప్పకుండా రోజూ నిర్వహించాలని.. దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పట్టణ సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జి కాకర్ల నాగేశారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 1 నుంచి 20 వార్డులకు సంబంధించి సచివాలయ కన్వీనర్లతో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ క్రమం తప్పకుండా సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించి మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఎన్ని ఎక్కువ ఇళ్లు తిరిగితే అంత మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు. మండల సచివాలయాల ఇన్‌చార్జి కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శౌరి సుభాష్‌రెడ్డి, ద్వార్శల గురునాథ్‌రెడ్డి, గోనా ప్రభాకర్‌రెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సచివాలయ కన్వీనర్లు, ఇన్‌చార్జిలు

అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయం


అగ్నిమాపక పరికరాల గురించి వివరిస్తున్న అగ్నిమాపక అధికారి రఘునాథ్


కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంపీఐ, అగ్నిమాపక సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తహశీల్దార్ నజీర్‌అహ్మద్ అన్నారు. అగ్నిమాపక కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అగ్నిప్రమాదాలే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శ్రమిస్తున్నారని తెలిపారు. గతేడాది పెన్నానదికి సుమారు 1 లక్ష క్యూసెక్యుల నీరు వదిలినప్పుడు నదిలో చిక్కుకున్న అనేక మందిని కాపాడారన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నారెడ్డి , సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేది నుంచి 20 వరకు వివిధ ప్రదేశాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు దూరం

బద్వేలు అర్బన్ : జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు దూరం చేయవచ్చని బద్వేలు ఎంపీఐ వి.శేఖర్‌రావు, ఇన్‌చార్జి ఫైర్‌ఆఫీసర్ కె.వెంకటసుబ్బయ్యలు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

మైదుకూరు : పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభమయ్యాయి. వారోత్సవాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ ప్రచురించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి శివప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

కడప రూరల్ : వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి...ఆరోగ్య సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మేళా ఐదవ వార్షికోత్సవ సందర్భంగా కడప నగరంలోని రవీంద్రనగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులు, హై రిస్క్ గర్భవతులు, కలుషితమైన నీటి వల్ల, దోమల వల్ల వచ్చే వ్యాధులు, వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.


ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌ఓ నాగరాజు, ఇతర వైద్య సిబ్బంది